रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, బ. 1023 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh,* Shu 1922 Saka

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1949 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శ. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్‌ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొఫెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# నాటక ప్రదర్శనముల చట్టము, 1876

## (1876 లోని 19వ చట్టము)

(16 డిసెంబరు, 1876)

### నాటకముల బహిరంగ ప్రదర్శనల ఇతోధిక నియంత్రణకైన చట్టము

కళంకాపాదకమైనట్టి, పరువు నష్టము కలిగించునట్టి, రాజద్రోహాత్మకమైనట్టి లేక అశ్లీలమైనట్టి నాటకముల బహిరంగ ప్రదర్శనలను నిషేధించు అధికారమును ప్రభుత్వమునకు కలుగజేయుట ఉపయుక్తమైనందున, ఇందు మూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది. ప్రస్తావన.

1. ఈ చట్టమును నాటక ప్రదర్శనముల చట్టము, 1876 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము.

ఇది 1వ నవంబరు 1956నకు అవ్యవహితపూర్వము భాగము-బి రాజ్యముల యందు చేరియున్న రాజ్యక్షేత్రములు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును. స్థానిక విస్తరణ.

2. ఈ చట్టములో "మేజిస్ట్రేటు" అనగా ప్రెసిడెన్సీ నగరములయందు పోలీసు మేజిస్ట్రేటు అనియు, అన్యత్ర జిల్లా మేజిస్ట్రేటు అనియు అర్థము. "మేజిస్ట్రేటు" నిర్వచనము.

3. బహిరంగ స్థలములో ప్రదర్శింపబడిన లేక ప్రదర్శింపబడబోవుచున్న ఆట, మూకాభినయము, లేక ఇతర నాటకము— కొన్ని నాటక ప్రదర్శనములను నిషేధించుటకు అధికారము.

(ఎ) కళంకాపాదకమైన లేక పరువునష్టము కలిగించు స్వభావము కలదని కాని,

(బి) భారతదేశమునందు శాసనము ద్వారా స్థాపించబడిన ప్రభుత్వముపట్ల అహిత భావములను ప్రదీపింపచేయుట సంభావ్యమని కాని,

(సి) ఆ ప్రదర్శనకు హాజరైన వ్యక్తులను దుర్వర్తనాపరులుగాను అవినీతి పరులుగాను చేయుట సంభావ్యమని కాని,

రాజ్య ప్రభుత్వము ఎప్పుడు అభిప్రాయపడినను, రాజ్య ప్రభుత్వము లేక ప్రెసిడెన్సీ నగరములకు వెలుపల రాజ్య ప్రభుత్వముగాని ఈ విషయమున వారిచే అధికారమొసగబడిన మేజిస్ట్రేటు గాని ఉత్తరువు ద్వారా ఆ ప్రదర్శనమును నిషేధించ వచ్చును.

<u>విశదీకరణ</u>:— డబ్బు చెల్లించి ప్రదర్శనము చూచుటకు ప్రజలకు ప్రవేశ మిచ్చు ఏదేని భవనము లేక ఆవరణ ఈ పరిచ్ఛేదపు భావములో 'బహిరంగ స్థలము' అని భావింపబడును.

నిషేధ ఉత్తరువును తామీలు చేయుటకు అధికారము. ఉత్తరువును అతిక్రమించి నందుకు శాస్తి.

4. అట్లు నిషేధింపబడిన ప్రదర్శనమునందు పాల్గొనబోవుచున్న ఎవరేని వ్యక్తికిగాని, అట్టి ప్రదర్శన ఏ గృహము, గది లేక స్థలమునందు జరుగవలెనని ఉద్దేశింపబడినదో దాని సొంతదారుకు గాని దాని ఆక్రమణ కలిగియున్న వ్యక్తికిగాని ఆ ఉత్తరువు యొక్క నకలును తామీలు చేయవచ్చును; మరియు అట్టి నకలు తామీలు చేయబడిన ఎవరేని వ్యక్తి ఆ ఉత్తరువును అతిక్రమించు ఏదేని కార్యమును చేసినందుకు లేక బుద్ధిపూర్వకముగా అట్టి కార్యమును చేయుటకు అనుమతించి నందుకు మేజిస్ట్రేటు సమక్షమున దోషస్థాపన జరిగిన మీదట మూడు మాసముల దాక ఉండగల కారాగారవాసముతోను లేక జుర్మానాతోను లేక రెండింటితోను శిక్షింప బడుదురు.

ఉత్తరువును అధిసూచితము చేయు అధికారము.

5. ఏదేని అట్టి ఉత్తరువు అధిప్రఖ్యానము ద్వారా అధిసూచితము చేయబడ వచ్చును, మరియు అట్లు నిషేధింపబడిన ప్రదర్శనమునందు పాల్గొనుటకు లేక దానిని చూచుటకు ఉద్దేశముగల వ్యక్తులకు సమాచారము తెలియజేయుటకు అనుకూలమైన ఏదేని స్థలము లేక స్థలములందు ఆ ఉత్తరువు యొక్క లిఖితమైన లేక ముద్రితమైన నోటీసును అంటించవచ్చును.

నిషేధమును అతిక్రమించి నందుకు శాస్తి.

6. ఏదేని అట్టి ఉత్తరువు అధిసూచితమైన పిమ్మట,—

(ఎ) అందు మూలముగా నిషేధింపబడిన ప్రదర్శనయందు గాని అట్లు నిషేధింపబడిన ప్రదర్శనకు సారత: తుల్యమైన ఏదేని ప్రదర్శన యందుగాని పాల్గొనిన, లేక

(బి) ఏదేని అట్టి ప్రదర్శనను జరుపుటయందు ఏ రీతిగానైనను సహాయము చేసిన, లేక

(సి) అట్టి ఉత్తరువును బుద్ధిపూర్వకముగా అతిక్రమించుచు అట్టి ఏ ప్రదర్శనయందైనను పూర్తిగాగాని కొంతవరకు గాని ప్రేక్షకుడుగా హాజరయిన, లేక

(డి) ఏదేని గృహము, గది లేక స్థలము యొక్క సొంతదారు లేక దాని ఆక్రమణ కలిగియున్న వ్యక్తి లేక దానిని ఉపయోగించు వ్యక్తి అయియుండి అట్టి ఏదేని ప్రదర్శనమునకు దానిని తెరచిన, ఉంచిన లేక ఉపయోగించిన, లేక అట్టి ప్రదర్శనమునకై తెరచుటకు, ఉంచుటకు లేక ఉపయోగించుటకు అనుమతించిన, ఎవరైనను మేజిస్ట్రేటు సమక్షమున దోషస్థాపన జరిగిన మీదట మూడు మాసముల దాక ఉండగల కారాగారవాసముతోను లేక జుర్మానాతోను లేక రెండింటితోను శిక్షింప బడుదురు.

సమాచారమును తెప్పించుటకు అధికారము.

7. ఏదేని బహిరంగ నాటక ప్రదర్శన స్వరూపము ఎట్టిదో తెలుసుకొనుటకై రాజ్య ప్రభుత్వముగాని, ఈ విషయమున ప్రభుత్వము ప్రత్యేకముగ అధికార మొసగబడిన అధికారిగాని, ప్రదర్శింపబడనున్న నాటకము యొక్క రచయితను, ప్రొప్రయిటరును లేక ముద్రణకర్తను లేక అది ఏ స్థలములో ప్రదర్శింపబడ నుద్దేశింపబడినదో, ఆ స్థలము యొక్క సొంతదారును గాని లేక దాని ఆక్రమణ కలిగియున్న వ్యక్తినిగాని, ఆ రాజ్య ప్రభుత్వము లేక అట్టి అధికారి అవశ్యకమని తలచు సమాచారము నొసగుమని కోరవచ్చును.

అట్లు కోరబడిన ప్రతి వ్యక్తియు, తన సంపూర్ణ సామర్థ్యము మేరకు, ఆ సమాచారము నొసగుటకు బద్ధుడైయుండును, మరియు ఈ పరిచ్ఛేదమును ఉల్లంఘించు వారెవరైనను భారత శిక్షాస్మృతి (1860 లోని 45వ చట్టము) యొక్క 176వ పరిచ్ఛేదము క్రింద అపరాధమును చేసినట్టివారుగ భావింపబడుదురు.

8. ఈ చట్టము క్రింద నిషేధింపబడిన ప్రదర్శనమునకై ఏదేని గృహము, గది లేక స్థలము, ఉపయోగించబడుచున్నదని గాని ఉపయోగింపబడబోవుచున్నదని గాని విశ్వసించుటకు ఎవరేని మేజిస్ట్రేటుకు కారణమున్నచో, ఏదేని అట్టి గృహము, గది లేక స్థలములోనికి రాత్రివేళగాని, పగటివేళగాని, కావలసినంత సహాయమును గైకొనియు మరియు అవశ్యకమైనచో బలమును ఉపయోగించియు ప్రవేశించుటకు, అందు తనకు కనిపించు వ్యక్తులను అభిరక్షలోనికి తీసుకొనుటకు మరియు అట్టి ప్రదర్శన నిమిత్తము ఉపయోగింపబడినవని లేక ఉపయోగించుటకై ఉద్దేశింపబడినవని యుక్తముగా అనుమానింపబడి అచట కన్పించిన సకల దృశ్య సామాగ్రిని, దుస్తులను ఇతర వస్తువులను అభిగ్రహించుటకు, తన వారంటు ద్వారా ఆ మేజిస్ట్రేటు ఏ పోలీసు అధికారికైనను ప్రాధికార మొసగవచ్చును.

ప్రవేశించుటకు, అరెస్టు చేయుటకు, అభిగ్రహించుటకు, పోలీసులకు వారంటు నొసగుటకు అధికారము.

9. ఈ చట్టము క్రింద జరిగిన దోషస్థాపన ఏదియు భారత శిక్షాస్మృతి యొక్క 124-ఎ లేక 294వ పరిచ్ఛేదము క్రింద జరుగదగు అభియోజనకు ఆటంకము కారాదు.

శిక్షాస్మృతి (1860 లోని 45వ చట్టము) యొక్క 124-ఎవ, 294వ పరిచ్ఛేదముల క్రింద అభియోజనముల వ్యావృత్తి.

10. ఏదేని స్థానిక ప్రాంతమునందు ఈ పరిచ్ఛేదపు నిబంధనలు ఆవశ్యకము లని రాజ్య ప్రభుత్వమునకు తోచినపుడెప్పుడైనను రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి నిబంధనలు అట్టి ప్రాంతమునకు, అధిసూచనలో నియతము చేయబడెడు దినము నుండి వర్తింపజేయబడినవని ప్రఖ్యానించవచ్చును.

ఆ దినమున, మరియు అప్పటి నుండి, రాజ్యప్రభుత్వము గాని ఈ విషయమున వారిచే ప్రత్యేకముగ అధికార మొసగబడిన అధికారిచే గాని మంజూరు చేయబడు లైసెన్సు ఉన్ననే తప్ప అట్టి ప్రాంతములో, ఏ సార్వజనిక వినోద స్థలము నందైనను ఎట్టి నాటక ప్రదర్శనము జరుపబడరాదని రాజ్య ప్రభుత్వము ఉత్తరువు చేయవచ్చును.

రాజ్య ప్రభుత్వమునకు లేక ఈ విషయమున వారిచే ప్రత్యేకముగ అధికార మొసగబడిన అధికారికి, ప్రదర్శనమునకు కనీసము మూడు దినములకు ముందుగా, లిఖితపూర్వకముగా యున్నంతమేరకు కృతియొక్క ప్రతినైనను, మూకాభినయమైనంత మేరకు దాని పర్యాప్తతాత్పర్య వివరణనైనను, ఒసగకుండ, అట్టి స్థానిక ప్రాంతమందు, ఏ సార్వజనిక వినోద స్థలమునందైనను ఎట్టి నాటక ప్రదర్శనము జరుపబడరాదని కూడ రాజ్య ప్రభుత్వము ఉత్తరువు చేయవచ్చును.

లైసెన్సు ఉన్ననే తప్ప ఏదేని స్థానిక ప్రాంతమునందు నాటక ప్రదర్శనములను నిషేధించుటకు అధికారము.

ఈ పరిచ్ఛేదము క్రింది ఏదేని ఉత్తరువు యొక్క నకలును, సార్వజనిక వినోద స్థలమును తన వశమునందు కలిగియున్న వ్యక్తికి అందజేయవచ్చును, మరియు అటు పిమ్మట అట్టి ఉత్తరువును అతిక్రమించు కార్యమును దేనినైనను అతడు చేసినచో లేక అట్లు చేయుటకు బుద్ధిపూర్వకముగా అనుమతించినచో మేజిస్ట్రేటు సమక్షమున దోషస్థాపన జరిగిన మీదట మూడు మాసములదాక ఉండగల కారాగారవాసముతోను లేక జుర్మానాతోను లేక రెండింటితోను శిక్షింపబడును.

11. (గవర్నరు జనరలుచే వినియోగింపదగిన అధికారములు) భారత ప్రభుత్వము (భారత రద్దుల అనుకూలానుసరణ) ఆదేశము, 1937 ద్వారా రద్దు చేయబడినది.

మత ఉత్సవములందు ప్రదర్శనముల అపవర్జన.

12. ఈ చట్టములోని దేదియు, మత ఉత్సవములందు జరుగు జాతర్లకు గాని అదే విధమగు ప్రదర్శనములకు గాని వర్తించరాదు.